యాదగిరిగుట్ట : మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య


ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్

రాజాపేటలో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఇది బీఆర్ఎస్ విద్యుత్ విజయం

- బీఆర్ఎస్ నాయకులు
- జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 30 : ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న కరెంట్ చార్జీల పెంపు బీఆర్ఎస్ తగ్గించిందని పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రజలపై ప్రభుత్వం మోపేందుకు సిద్ధమైన రూ. 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపడంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో బహిరంగ విచారణలో పాల్గొని విద్యుత్ నియంత్రణ మండలిని ఒప్పించగలిగారన్నారు. చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించడం ఇదే తొలిసారని, ఇది చారిత్రాత్మక విజయం అని కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్ ఆవుల మమతాసాయి, ముక్కర్ల సతీశ్ యాదవ్, ఆరె శ్రీధర్, పేరబోయిన సత్యనారాయణ, బండ రామస్వామి, కంసాని స్వామి, చందు, నర్సింగ్, క్రాంతి కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

- ఆత్మకూరు(ఎం) : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై 18,500 కోట్ల విద్యుత్ చార్జీలను వేయలనుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పోరాటం చేయడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేండ్లలో ఎలాంటి చార్జీలు పెంచకుండా నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలు చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కొరె భిక్షపతి, పట్టణ కార్యదర్శి కోరె వెంకన్న, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణ, అబ్బసాయిలు, సత్తయ్య, ఉపేందర్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

- ఆలేరు టౌన్ : పట్టణంలో పార్టీ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి, సంబురాలు జరిపారు. కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ బేతి రాములు, మాజీ సర్పంచులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, రాంప్రసాద్, కోటగిరి పాండరి, క్యాసగల్ల అనసూయ, కోరుకొప్పుల కిష్టయ్య, పత్తి వెంకటేశ్, ఆలేటి అరుణ, సముద్రాల కుమార్, బీజని మధు, షరాబు సంతోశ్ పాల్గొన్నారు.
- రాజాపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మాజీ జడ్పీటీసీ గోపాల్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల లక్ష్మి, భోగ హరినాథ్, రామిల్ల నరేందర్, సంధిల భాస్కర్ గౌడ్, గుంటి కృష్ణ, కటకం వెంకటేశం, అంకతి సుదర్శన్, గుర్రం నరసింహులు పాల్గొన్నారు.
- బొమ్మలరామారం : ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపనీయమని పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సింహ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడగా.. నాయకులు కూర వెంకటేశ్, కుక్కదువ్వు ఉపేందర్, కట్ట శ్రీకాంత్, జూపల్లి భరత్, జింక నరేందర్, ఉప్పల నర్సింహారెడ్డి, ఈగల బాలరాజ్, పాల్గొన్నారు.
- భువనగిరి అర్బన్ : పట్టణంలోని బాబూజగ్జీవన్‌రామ్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జనగాం పాండు, బీరు మల్లయ్య, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నీల ఓంప్రకాశ్‌గౌడ్, అతకం లక్ష్మీనారాయణ, సుభాశ్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.
- అడ్డగూడూరు : మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి ఆధ్వర్యంలో శ్రేణులు పటాకులు కాల్చారు. నాయకులు పిల్లి గంగయ్య, గజ్జెల్లి రవి, బాలెంల అయోధ్య, పోలెపాల అబ్బులు, బాలెంల రామకృష్ణ, పయ్యావుల మత్స్యగిరి, శంకర్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సింహ


అడ్డగూడూరులో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ గంగాధర్

వలిగొండ, అక్టోబర్ 30 : సమగ్ర ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథరావు, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ కేదారేశ్వర్, భాస్కర్, వినోద్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ గంగాధర్

ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఓ నాగిరెడ్డి

- చౌటుప్పల్ : పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్వేపై ఆడిషనల్ కలెక్టర్ గంగాధర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి రవీందర్, ఎంపీడీఓ యాకుబ్ నాయక్, ఎంపీఓ అంజిరెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను సమర్థవంతంగా చేపట్టాలి : డీఆర్డీఓ నాగిరెడ్డి

ఆత్మకూరు(ఎం) : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా చేపట్టాలని డీఆర్డీఓ నాగిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సర్వే అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్యూమరేటర్లు నవంబర్ 1నుంచి 3వరకు గ్రామాల్లోని ఇండ్ల వివరాలను సేకరించాలని 6వ తేదీ నుంచి ఇంటిటికీ వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. 75రకాల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి, ఒక్కో ఎన్యూమరేటర్ ప్రతి రోజూ 10ఇండ్లు సర్వే చేయాలన్నారు. 13రోజుల పాటు సాగే కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఇది కులగణన కాదని, కుటుంబ సర్వే స్పష్టంగా తెలియపర్చాలని వారికి సూచించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి రాజారాం, ఎంపీడీఓ రాములునాయక్, సూపరిండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, ఏఎస్ఓ సంతోశ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

- ఆలేరురూరల్ : ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవోఓ సత్యాంజనేయ ప్రసాద్ అన్నారు. ఆలేరు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆయన ఎన్యూమరేటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గోపాల్ ఉన్నారు.
- బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ప్రత్యేకాధికారి జ్యోతి కుమార్ ఎన్యూమేటర్లకు సర్వేపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ రోజారాణి, ఏఎస్ఓ శారద, ఆర్పీ దినేశ్ పాల్గొన్నారు.
- భూదాన్‌పోచంపల్లి: పట్టణంలోని జడ్పీహెచ్ఎస్‌లో సర్వేపై ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఎం.మహేందర్‌రెడ్డి, కమిషనర్ వెంకటేశ్వరనాయక్, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్, ఎంపీఓ మజీద్, ఎంఆర్ఐలు వెంకట్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఏఎస్ఓ శ్రావణి పాల్గొన్నారు.
- రామన్నపేట : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ యాకూబ్ నాయక్, ప్రత్యేకాధికారి రాఘవరెడ్డి ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీఓ రఫూఫ్‌అలీ, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏసీడీపీఓ మిర్జా సమీర, ట్రైనర్ ఉయ్యాల భిక్షమయ్య పాల్గొన్నారు.
- అడ్డగూడూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకరయ్య కుటుంబ సర్వేపై శిక్షణ నిర్వహించారు. ప్రత్యేకాధికారి కృష్ణ, ఎంపీఓ ప్రేమలత ఉన్నారు.
- మోత్కూరు : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బీసీ జిల్లా సంక్షేమాధికారి, మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య ఎన్యూమరేటర్లకు సర్వేపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ ఎండీ నిరంజన్‌వలి, ఎంఎస్ఓ జి.కృష్ణ ఉన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు అక్కాచెల్లెళ్లు

నవ్యశ్రీ

ఆరాధ్య

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 30 : మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన అక్కాచెల్లెళ్లు జెట్ట నవ్యశ్రీ, ఆరాధ్య రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వీరు.. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీల్లో అండర్ 17 విభాగంలో నవ్యశ్రీ, అండర్ -14 విభాగంలో ఆరాధ్య ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల హెచ్ఎం కె.మహదేవరెడ్డి, ఉపాధ్యాయులు వీరిని అభినందించారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు పట్టణ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

ఆలేరు టౌన్, అక్టోబర్ 30 : రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు పట్టణ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకేంద్రంలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో అండర్ 17 విభాగంలో గంగాధరం, సందీప్, నోములు సాయి, బిర్రు సాయిగణేశ్, రాజబోయిన మనీ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పీడీ పూల నాగయ్య తెలిపారు. వీరు నవంబర్ 4 నుంచి 7 వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. హెచ్ఎం డి.మంజుల, ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణరెడ్డి, పోరెడ్డి రంగయ్య, కె. స్వర్ణలత, కె.సైదులు, జ్ఞాన ప్రసన్న, పరమేశ్వర్‌రావు, నరేందర్, కొండ్రా మల్లేశం, దూడల వెంకటేశ్, కవిత విద్యార్థులును అభినందించారు.

పాఠశాలల్లో ముందస్తు దీపావళి

భువనగిరి అర్బన్ : వ్యాపీ దివాళి ఆకారంలో కూర్చొని శుభాకాంక్షలు తెలుపుతున్న దేదీప్య పాఠశాల విద్యార్థులు

ఆత్మకూరు(ఎం),అక్టోబర్ 30 : మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా టీచర్లు దీపావళి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావనీకోటేశ్వరి ఉన్నారు.

- చౌటుప్పల్ : పట్టణంలోని ట్రినిటీ స్కూల్‌లో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. టపాసులు కాల్చి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- భువనగిరి అర్బన్ : పట్టణంలోని దేదీప్య పాఠశాల ఆవరణలో 400 మంది విద్యార్థులు హ్యాపీ దీపావళి ఆకృతిలో కూర్చిని శుభాకాంక్షలు తెలిపారు. హెచ్ఎం శేషగిరిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : తాసీల్దార్

వలిగొండ : మాట్లాడుతున్న తాసీలార్ శ్రీనివాస్‌రెడ్డి

వలిగొండ, అక్టోబర్ 30 : భారత రాజ్యాంగం తీసుకొచ్చిన హక్కులు, చట్టాలపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తాసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేములకొండ గ్రామంలో సివిల్ రైట్స్‌డే లో భాగంగా బుధవారం ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ మనోహర్, ఏఎస్ఐ జాఫర్ పాల్గొన్నారు.

- ఆలేరు రూరల్ : మండలంలోని శ్రీనివాసపురంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణచందర్, వసతిగృహం సంక్షేమాధికారి ఆనంద్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలని దీక్ష

ఫీజు దీక్ష చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 30 : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ, కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. పట్టణంలోని బాబుజగ్జీవన్‌రామ్ చౌరస్తా సమీపంలో ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఫీజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 8 వేల కోట్ల ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలను ఉధృతం చేసి ప్రభుత్వంపై తిరుగుబాటును కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి సింగనబోయిన మల్లేశం, కొండమడుగు నర్సింహ, నాయకులు అన్నంపట్ల కృష్ణ, వనం రాజు, ఈర్లపల్లి ముత్యాలు, ఎండీ.సలీం, కొలను శ్రవణ్‌రెడ్డి, పరుశురాం, యాకూబ్ సంఘీభావం తెలిపారు. ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షుడు ఈర్ల రాహుల్, సతీశ్, చింటు, జీవన్, రజిని, మమత, మాధవి పాల్గొన్నారు.

నృసింహుడికి నిత్యారాధనలు


సువర్ణ పుష్పార్చనలో భాగంగా స్వామి, అమ్మవార్లకు హారతినిస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 30 : పట్టణంలోని లక్ష్మీ నరసింహస్వామి దివ్యక్షేత్రంలో స్వామి, అమ్మవార్లకు బుధవారం నిత్యారాధనలు సాగాయి. నరసింహస్వామికి తిరువారాధన, నిజాభిషేకం జరిపి భక్తులకు నిజరూప దర్శనం కల్పించారు. తులసి సహస్రనామార్చన, కుంకుమార్చన, ఆంజనేయస్వామివారికి సహస్రనామార్చన నిర్వహించారు. సుదర్శ ఆళ్వారులను కొలుస్తూ హోమం జరిపారు. స్వామి, అమ్మవార్లను గజవాహనంపై కల్యాణోత్సవ సేవను వెలుపలి ప్రాకార మండపంలో ఊరేగించారు. అనంతరం నిత్యకల్యాణ తంతు గావించారు. సాయంత్రం తిరువీధిసేవ, దర్బార్ సేవ, రాత్రి తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. స్వామివారి ఖాజానకు రూ. 20,91,728 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశికధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

రూ.1.51లక్షల విరాళం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దివ్యవిమాన గోపురం స్వర్ణ తాపడానికి సిరిసిల్ల జిల్లాకు చెందిన దాత నెల్లుట్ల వరలక్ష్మి, కనకయ్య దంపతులు రూ. 1,51,111ను విరాళంగా ఇచ్చారు. చెక్కును యాదగిరిగుట్ట ఈఓకు అందించారు.

కేంద్ర సహాయ మంత్రిని కలిసిన ట్రిపుల్ ఆర్ బాధితులు


కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన ట్రిపుల్ ఆర్ బాధితులు

చౌటుప్పల్, అక్టోబర్ 30 : చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ ప్రాంతాల్లోని వివిధ గ్రామాల ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఓఆర్ఆర్ నుంచి ట్రిపుల్ ఆర్‌కు 4 ప్రధాన రహదారులను 40 కిలోమీటర్ల దూరం కేటాయించి ఇప్పుడు 28కి కుదించి తమకు అన్యాయం చేశారని వినతిలో పేర్కొన్నారు. దీంతో మూడు మున్సిపాలిటీలు రెండు, మూడు భాగాలుగా విడిపోతున్నాయని ఆయనకు వివరించారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇప్పించాలని, లేకుంటే భూమికి బదులు భూములు ఇప్పించేందుకు కృషి చేయాలని బండి సంజయ్‌ను కోరారు. దీనిపై విచారణ చేసి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి గంగిడి మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, భూనిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక లింగం గౌడ్, గోపగోని లక్ష్మణ్, బోరెం ప్రకాశ్‌రెడ్డి, చింతల సుధాకర్‌రెడ్డి, చింతల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు : కవిత

రైతులకు అవగహన కల్పిస్తున్న ఉద్యానవన అధికారి కవిత

రామన్నపేట, అక్టోబర్30 : అయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని మండల ఉద్యానవన శాఖ అధికారి కె. కవిత అన్నారు. మండలంలోని కొమ్మాయి గూడెం గ్రామంలో బుధవారం రైతులకు అయిల్‌పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంట సాగు నాలుగేండ్ల నుంచి 30ఏండ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వెంకన్న, డీసీఓ ప్రవీణ్, పీఎంఓ శ్రీరామ్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్ ఉన్నారు.

పత్తి కొనుగోళ్లు చేపట్టాలి : సీపీఎం

రైతుల ఇండ్లలో పత్తి నిల్వలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 30 : జిల్లా వ్యాప్తంగా సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి వెంటనే పత్తి కొనుగోళ్లు చేపట్టాలని సీసీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చీమల కొండూరు గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రైతుల ఇండ్లలో నిల్వ ఉంచిన పత్తిని ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో 12 సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నా.. పత్తి కొనే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, బోడ ఆంజనేయులు, రాగుల పోశయ్య, రాగుల కిష్టయ్య, రైతులు పల్లెర్ల బాలస్వామి, కర్కి బాలరాజు, వడ్డబోయిన పాల్గొన్నారు.

ఎయిమ్స్ సిబ్బంది ఆర్థిక సాయం

బీబీనగర్ : బాధితురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న ఎయిమ్స్ సిబ్బంది

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన గాండ్ల కవిత ఎయిమ్స్ ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎయిమ్స్ సిబ్బంది కవిత కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సాయంగా బుధవారం రూ. 1.80 లక్షలను కుటుంబ సభ్యులకు అందించారు.

- ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో గల ఇందిరానగర్ కాలనీలోని రాళ్లబండి సత్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందినది. మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ జన్నాయి కొడె నగేశ్ బుధవారం రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహాచారి, మల్లేశ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసచారి, అనిల్ తదితరులున్నారు.
- మోటకొండూర్ : మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి సభ్యుడు సిరబోయిన వెంకట్‌మల్లేశ్‌యాదవ్ తండ్రి యాదయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో సమితి ఆధ్వర్యంలో బుధవారం మృతుడి కుటుంబానికి 50కేజీల బియ్యం, సభ్యుల సహకారంతో రూ.10వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో భాస్కరుణి రఘునాథరాజు, బచ్చ శ్రీశైలం, ఎగ్గిడి కృష్ణ, మానెగల్ల విక్రమ్, దయ్యాల పాండు, రేగు చంద్రశేఖర్, సురపంగ శ్రీనివాస్, వంగాల మల్లేశ్ పాల్గొన్నారు.
- భూదాన్‌పోచంపల్లి : పురపాలక కేంద్రానికి చెందిన కల్లుగీత పారిశ్రామిక సభ్యుడు తంతరపల్లి నరసింహాగౌడ్ ఇటీవల మృతి చెందాడు. దీంతో సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు గునిగంటి మల్లేశంగౌడ్ మృతుడి కుటుంబానికి బుధవారం రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులున్నారు.

కబేళాకు తరలిస్తున్న పశువులు పట్టివేత

పట్టుబడిన గోవులు

చౌటుప్పల్, అక్టోబర్ 30 : అక్రమంగా కబేళాకు తరలిస్తున్న పశువులను పోలీసులు బుధవారం పంతంగి టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ హనుమాన్ జంక్షన్ నుంచి 61 గోవులను లారీలో హైదరాబాద్‌లోని బహదూర్‌పూర్‌కు తరలిస్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాయి. డ్రైవర్ ఎండీ అన్వర్‌పై కేసు నమోదు చేసి, గోవులను జియాగూడ గోశాలకు తరలించినట్లు సీఐ మన్మథకుమార్ పేర్కొన్నారు.

రామన్నపేట : నీర్నెంలలో వరదకు కొట్టుకుపోతున్న ధాన్యం

వర్షానికి తడిసిన ధాన్యం

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 30 : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో జూలూరు పీఏఈసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం తడిసింది. ధాన్యపు రాశులు తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి 4రోజుల వుతున్నా ధాన్యం కాంటా వేయట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

- రామన్నపేట : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి మార్కెట్‌కు తీసుకొచ్చిన ధాన్యం తడిసిపోయింది. రాశుల నుంచి వరదలో ధాన్యం కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

మద్యం మత్తులో వ్యక్తి వీరంగం

చౌటుప్పల్, అక్టోబర్ 30 : పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు సమీపంలో గల బీఆర్ వైన్స్ ముందు బుధవారం మద్యం మత్తులో ఓ వ్యక్తి వ